క్లుప్తంగా

మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు



ఆర్టీసీ కాలనీ ఆలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు

కాకినాడ రూరల్: మార్గశిర మాసం సందర్భంగా రమణయ్యపేట ఆర్టీసీ కాలనీలోని ఐదుగుడుల ఆలయంలో గురువారం మహాలక్ష్మి అమ్మవారికి ఘనంగా కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలతో తొలుత మహాలక్ష్మి అష్టోత్తర నామాలతో కుంకుమ, పూలు, అక్షితలతో పూజలు నిర్వహించిన అనంతరం పాలు, కొబ్బరినీటితో అమ్మవారికి అభిషేకం చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్ నందిబాబు, కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

యాదవ సంఘం బలోపేతానికి చర్యలు



యనమల కృష్ణుడును సత్కరిస్తున్న కుండల సాయికుమార్ తదితరులు

కాకినాడ సిటీ: కాకినాడతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యాదవ సంఘాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా యాదవ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యనమల కృష్ణుడు పేర్కొన్నారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కుండల సాయికుమార్ యాదవ్, అతని మిత్రులను కాకినాడలో కుండల సాయి స్వగృహంలో కలిశారు. కాకినాడ వచ్చిన కృష్ణుడిని సాయికుమార్ శాలువాతో సత్కరించారు. జిల్లాలో యాదవ సంఘం బలోపేతానికి తీసుకోవల్సిన చర్యలపై కృష్ణుడు, సాయికుమార్‌తో ముచ్చటించారు. జిల్లాలో యాదవ సంక్షేమ సంఘం అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. త్వరలోనే భారీ ఎత్తున సభ నిర్వహించి యాదవుల అభివృద్ధికి మార్గదర్శకాలు విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు కుండల హేమంత్, మన్నే నాగేశ్వరరావు, నంబారి రమ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమ్మేటివ్ పరీక్ష కేంద్రాల తనిఖీ



పరీక్షా విధానంపై విద్యార్థినిని ప్రశ్నిస్తున్న డీఈఓ రమేష్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): విద్యార్థుల తరగతుల వారీగా నిర్వహించే సమ్మెటివ్ పరీక్షలను జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ తనిఖీ చేశారు. పరీక్షల్లో భాగంగా గురువారం హిందీ పరీక్ష నిర్వహించగా కాకినాడ పీఆర్ బాలికల పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులను పరీక్ష విధానంపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హెచ్ఎంలతో పాటు ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు.

అయ్యన్నకు డాక్టరేట్



అయ్యన్నను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ చిరంజీవినీ కుమారి

బాలాజీచెరువు: ఐడియల్ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి యండమూరి అయ్యన్నకు నన్నయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. కాకినాడ మడ అడవుల్లో నీటి నాణ్యత, కాలానుగుణంగా చేపలు లభ్యత తదితర విషయాలపై ఆయన సిద్ధాంత వ్యాసం రచించారు. జువాలజీ విభాగ అధ్యాపకులు అల్లవల్ల మట్టారెడ్డి, విజయనిర్మల గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా అయ్యన్నను కళాశాల కరస్పాండెంట్ చిరంజీవినీకుమారి, ప్రిన్సిపాల్ తలాటం సత్యనారాయణలు గురువారం అభినందించారు.

16 నుంచి ధనుర్మాస వ్రత మహోత్సవాలు

బోట్‌క్లబ్: స్థానిక మెయిన్‌రోడ్డులోని సీతారామస్వామి ఆలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 14 వరకూ ధనుర్మాస వ్రత మహోత్సవాలు, రజిత దశావతార అలంకార ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ఈఓ యర్రా వేంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా నిత్యం స్వామి, గోదా అమ్మవారికి విశేష పూజలు, తిరుప్పావై సేవా కాలం, ద్రవిడ వేద పఠనం జరుగుతాయన్నారు. ఈ నెల 25 నుంచి రజిత దశావతార అలంకార ఉత్సవాలు జరుగుతాయన్నారు.

ఆరోగ్య సమాజమే లక్ష్యం

- విభిన్న రీతిలో బ్రేక్‌ఫాస్ట్
- విస్తరిస్తున్న హెల్దీ ఫుడ్ బాక్స్ సంస్కృతి
- ఉపాధి రంగంగా నిరుద్యోగులకు చేయూత
- రోజు, నెల వారీ ప్రాతిపదికన ప్యాక్‌లు
- డోర్ డెలివరీ సౌకర్యం




ఫ్రూట్స్, డ్రైఫ్రూట్స్, వెజిటబుల్ సలాడ్లతో రోజుకో రకంతో డోర్ డెలివరీ చేసే హెల్దీ ఫుడ్‌బాక్సులు



యాంటి ఆక్సిడెంట్లను అందించి, రోగ నిరోధక శక్తిని పెంపొందించే మొలకెత్తిన గింజలు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): ఆగి ఆలోచించే సమయం లేదు. ఏవేవో ఖర్చులు చేస్తున్నారు. ఇది ఖర్చుగా భావించకండి. ఈ బాక్కులో ఉండే తక్కువ ఆహారం మీకు ఎంతో ఎక్కువ ఆరోగ్యాన్నిస్తుంది. ఈ విషయమై ఏ డాక్టర్ని అడిగినా, ఏ ఇతర వ్యక్తులను అడిగినా చెప్తారు. దీనిని మీ జీవన విధానంలో అలవాటు చేసుకోండి ఆరోగ్యంగా జీవించండి. ఆరోగ్యమే మహాభాగ్యం. బాధ్యతాయుతంగా నిర్వహించే ఈ పని నలుగురికి ఉపాధి కల్పిస్తుంది. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిస్తుంది. ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా కాకినాడ నగరం, రూరల్ నియోజకవర్గాలలో విభిన్న రీతిలో బ్రేక్‌ఫాస్ట్ అందించే హెల్దీ ఫుడ్‌బాక్స్ సంస్కృతి రోజు రోజుకూ విస్తరిస్తోంది. గతంలో బ్రేక్‌ఫాస్ట్ అంటే చద్దన్నం, ఇడ్లీ, పూరి, ఉప్మా, పెసరట్టు ఉప్మా, వడ, మైసూర్ బోండాలు తదితర ఆహార పదార్థాలతో మెనూ ఉండేది. కాని ఇప్పుడు ట్రెండ్ మారింది. తాతల నాటి బ్రేక్‌ఫాస్ట్‌కు బ్రేక్ వేస్తూ తక్కువ ఆహారంతో ఎక్కువ ఆరోగ్యాన్ని అందించే హెల్దీ బ్రేక్‌ఫాస్ట్‌కు నగరవాసులు మక్కువ చూపిస్తున్నారు. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా రోజుకో వెరైటీ హెల్దీ బ్రేక్‌ఫాస్ట్‌ను అందించే బాక్కులను రోజువారి, నెలవారి పద్ధతిలో డోర్ డెలివరీ చేస్తూ వారు జీవిస్తూ నలుగురికి ఉపాధిని కల్పిస్తున్నారు. నగరంలో వాకలపూడిలోని ఆరోగ్యమస్తు హెల్దీ ఫుడ్‌బాక్స్, కాంతినగర్‌లోని సావర్ ఫ్రూట్‌బైట్స్ వారు హెల్దీ ఫుడ్‌బాక్స్‌లను అందిస్తున్నారు. వీరు అందించే వాటిలో డిటాక్స్ వాటర్, సీజనల్ ఫ్రూట్ సలాడ్, డ్రైఫ్రూట్స్, రాగి జావ, ఉడకబెట్టిన గుడ్లు, మొలకెత్తిన చిరుధాన్యాలు, రాగిలడ్డు, డ్రైఫ్రూట్ లడ్డు, ఓట్ మీల్, టోస్టెడ్ బ్రెడ్, వెజిటేబుల్ సలాడ్, స్వీట్ కార్న్, నువ్వుల లడ్డు, అటుకుల ఉప్మా, మిక్స్‌డ్ స్ప్రౌట్స్, వెజిటబుల్ సలాడ్ తదితర పదార్థాలను జోడిస్తూ రోజుకో రకంగా బాక్సలను అందిస్తున్నారు. కాకినాడ నగరం, రూరల్‌లో కలిపి దాదాపు 25 మంది డెలివరీ బాయ్స్ నిత్యం ఉదయం 6 నుంచి సాయంత్రం వరకు ఈ వృత్తిలో కొనసాగుతూ జీవిస్తున్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో, తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అందించే ఈ వ్యాపారం ఉదయం 4 గంటల నుంచి ప్రారంభమౌతుంది. వినియోగ దారులకు డోర్ డెలివరీ సౌకర్యం కల్పిస్తూ రోజు, నెల వారి ప్యాకేజీలతో అందిస్తుండడంతో ఎక్కువ మంది ఉద్యోగులు, వ్యాపారులు ఈ బాక్సులపై మక్కువ చూపుతున్నారు.



శరీరంలో వ్యర్థాలను బయటకు పంపించే డీటాక్స్ వాటర్



ఎముకలకు బలాన్నిచ్చే రాగులతో చేసిన లడ్డూలు

తీసుకునే అల్పాహారం బరువు తగ్గించడం, రోగనిరోధక శక్తిని పెంపొందించడం, దృఢమైన ఎముకలకు, జీర్ణ శక్తికి, పీచుపదార్థం అందించడం, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలతో కలసి ఉండం, ఏ, ఇ విటమిన్లు అందించడంతో పాతకాలం నాటి బ్రేక్‌ఫాస్ట్ కంటే ఇదే ఉత్తమం అని ఆరోగ్య అభిలాషులు చెబుతున్నారు.

నలుగురికీ ఉపాధి కల్పించాలని..



నేను చాలా పార్ట్‌టైం ఉద్యోగాలు చేశాను. సొంతంగా వ్యాపారం చేయాలని, అది నలుగురుకి ఉపాధిని కల్పించేదిగా, ఆర్యోగ్య సమాజాన్ని నిర్మించేదిగా ఉండాలని దీనిని ప్రారంభించాను. 250 మంది కస్టమర్లు తాము అందించే ప్యాకేజీలు, బాక్సులను ఇష్టపడి తీసుకుంటున్నారు.

– సిద్ధు, వ్యాపార నిర్వాహకుడు

ప్రపంచానికి ఆదర్శం భారత రాజ్యాంగం



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కృష్ణమోహన్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): భారత రాజ్యాంగం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని నార్త్ అమెరికా యూనివర్సిటీ ఆఫ్ కామన్‌వెల్త్ కరేబియన్ ప్రతినిధి ప్రొఫెసర్ కె.కృష్ణమోహన్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకే ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ ఆఫీస్ ఆధ్వర్యంలో ×ది ఇండియన్ కాన్స్టిట్యూషన్ 1950–2025₹ అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ 75 ఏళ్లుగా భారతదేశం ప్రపంచదేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతోందన్నారు. రాజ్యాంగం విద్యా హక్కుతో పాటు ఇతర సామాజిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రజలందరినీ సమానంగా చూడాలని పేర్కొంటోందన్నారు. దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీ ప్రొఫెసర్ జి.సత్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం, సైన్స్ టెక్నాలజీ తదితర అంశాల ఔచిత్యాన్ని వివరించారు. సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్ర హాజరై మాట్లాడుతూ విద్యార్థిగా మనం ఎంత చదివినా సమాజం పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండడంతో పాటు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సుప్రీంకోర్టు ఇంజినీరింగ్ సిలబస్‌లో భారత రాజ్యాంగాన్ని ఒక పాఠ్యాంశంగా చేర్చాలని సూచించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ లైజాన్ ఆఫీసర్ ఎం.కుమారస్వామి, విశ్రాంత ప్రొఫెసర్ అబ్బయ్య, ప్రిన్సిపాల్ మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి సప్తాహం





శ్రీపాద శ్రీవల్లభ స్వామివారి పూజల్లో పాల్గొన్న మహారాష్ట్ర భక్తులు

శ్రీపాద శ్రీవల్లభునికి సహస్ర లిల్లీ పుష్ప పూజ

పిఠాపురం: శ్రీపాద శ్రీవల్లభుడు, దత్తాత్రేయుని జన్మస్థలమైన పిఠాపురంలో దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామివారికి సప్తాహ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఐదో రోజు గురువారం సహస్ర లిల్లీ పుష్ప పూజ నిర్వహించగా వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి పాదగయ క్షేత్రంలో సప్తాహ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతుండగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలకు మహారాష్ట్ర భక్తులు తరలివచ్చి పూజలు చేశారు.

చేబ్రోలులో సినిమా సందడి

పిఠాపురంలో అలా మొదలైంది
చిత్రం షూటింగ్ ప్రారంభం



ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొడుతున్న శ్రీనివాస్

పిఠాపురం: గొల్లప్రోలు మండలం చేబ్రోలు రామాలయంలో గురువారం సినిమా సందడి నెలకొంది. హిట్ చిత్రాల దర్శకుడు చంద్ర మహేష్ దర్శకత్వంలో దాట్ల సూర్యనారాయణ రాజు సమర్పిస్తున్న శ్రీదేవిక ప్రొడక్షన్ మహేష్ చంద్ర చిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ఆకుల సురేష్ పటేల్ నిర్మాణ సారథ్యంలో నిర్మిస్తున్న చిత్రం ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశాన్ని చిత్రీకరించారు. నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, కొడా చైర్మన్ తుమ్మల రామస్వామి నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌పై క్లాప్ కొట్టి ప్రారంభించారు. చిత్ర దర్శకుడు చంద్ర మహేష్ మాట్లాడుతూ గోదావరి జిల్లాకు చెందిన తాను ఎన్నో సినిమాలు నిర్మించి, వరుస విజయాలు పొందానన్నారు. ప్రస్తుతం సరికొత్త ప్రేమ కథతో నిర్మించబోతున్న చిత్రం చేబ్రోలు గ్రామంలో చిత్రీకరించడం ఆనందంగా ఉందన్నారు. చేబ్రోలు ప్రజల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గ్రామంలో నెలరోజులకు పైగా చిత్రం నిర్మాణం జరుగుతుందని, జిల్లా నటీనటులకు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ చిత్రంలో నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, సీనియర్ నటి జే.వాహిని, నటుడు కేదార్ శంకర్, జబర్దస్త్ ఆర్టిస్ట్ కేపీ పాల్, బీఎస్ రాజు నూతన నటీనటులతో ఈ చిత్రం నిర్మించనున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న) మాట్లాడుతూ తాను ఏ కార్యక్రమానికి హాజరు కానని, అటువంటిది మిత్రుడు ఆకులు సురేష్ పటేల్ నిర్మిస్తున్న ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ చిత్రం అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కౌశల్ విజేతలు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): కౌశల్-24 పేరుతో ఈ నెల ఆరో తేదీన ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీల విజేతలను రాష్ట విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. 8, 9, 10 మూడు విభాగాల్లో క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్, రీల్స్ అంశాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. జిల్లా నుంచి 12 మంది రాష్ట స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్విజ్‌లో ప్రథమ విజేతకు రూ.4500, రెండో స్థానం రూ.3000 నగదు బహుమతి అందిస్తారు. పోస్టర్, రీల్స్‌లో ప్రథమ బహుమతిగా రూ.1500, ద్వితీయ బహుమతిగా రూ.వెయ్యి అందిస్తారు.వీరు ఈ నెల 30న విజయవాడలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని జిల్లా సైన్స్ అధికారి వినీల్ గురువారం తెలిపారు. విజేతల వివరాలు ఇలా..

అంశం..	తరగతి	విజేత	పాఠశాల	స్థానం
క్విజ్	8	బి.చరణి లక్ష్మీశ్రీజ	ఎ.కొత్తపల్లి, జెడ్పీహెచ్	01
	8	ఎస్.తారక్‌త్రినాథ్	చదలాడ, జెడ్పీహెచ్	02
	9	ఎస్.స్వాతి	శంఖవరం,ఏపీఎంఎస్	01
	9	ఈ.దేవకి	శంఖవరం, ఏపీఎంఎస్	02
	10	సి.కరుణ ప్రసాద్	శంఖవరం, ఏపీఎంస్	01
	10	వై.బాలమురళి	శంఖవరం, ఏపీఎంఎస్	02
పోస్టర్	8	కె.కృష్ణసాయి కౌశిక్	గాంధీనగర్, ఎంహెచ్ఎస్	01
	8	పి.బాల సత్యశ్రీ	ఏపీఎస్పీ, హైస్కూల్	02
	9	సి.సత్య సాయిలక్ష్మి	ఏ.కొత్తపల్లి జెడ్పీ	01
	9	కే.దత్తశ్రీ	ఇంజరం, జెడ్పీ హెచ్	02
రీల్స్	10	ఎం.లక్ష్మణ్	ఒమ్మంగి, జెడ్పీహెచ్	01
	10	ఎస్.గణేష్‌ప్రకాంత్	తాళ్లూరు, జెడ్పీహెచ్	02

జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు పిఠాపురం క్రీడాకారుడు

పిఠాపురం: జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు పిఠాపురానికి చెందిన పి.కృష్ణ ఎంపికైనట్టు కోచ్ పి.లక్ష్మణరావు తెలిపారు. ఈ నెల 12వ తేదీన రాజమహేంద్రవరంలోని నన్నయ యూనివర్సిటీలో ఇంటర్ కాలేజీ ఆర్చరీ పోటీలలో పిఠాపురం సీబీఆర్ కాలేజీలో బీకాం కంప్యూటర్స్ సెకండియర్ చదువుతున్న కృష్ణ ఇండియన్ రౌండ్ ఇండివిడ్యువల్ ఆర్చరీ ఈవెంట్లో రజిత పతకం సాధించాడని ఆయన తెలిపారు. ఈనెల 24వ తేదీ నుంచి 27వ వరకూ ఒడిశా రాష్టం భువనేశ్వర్‌లో జరగనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొంటున్నట్లు కోచ్ తెలిపారు.

కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరే రైళ్లు

ట్రైన్ నం.	స్టేషన్	గమ్య స్థానం	వెళ్లే సమయం	వచ్చే సమయం
17258	కాకినాడ పోర్టు	విజయవాడ (డైలీ మెము)	04.20	23.03
17267	కాకినాడ పోర్టు	విశాఖపట్నం (డైలీ మెము)	04.45	21.28
12755	కాకినాడ పోర్టు	భావనగర్ (భావనగర్)గురు	05.50	16.48
17206	కాకినాడ పోర్టు	సాయినగర్ (షిర్డీ) సోమ, బుధ, శని	06.10	18.55
17221	కాకినాడ పోర్టు	లోకమాన్య తిలక్ (ఎల్‌టీటీ) బుధ, శని	09.10	13.43
17655	కాకినాడ పోర్టు	పుదుచ్చేరి (సర్కార్) ఆది, బుధ, గురు	14.40	09.10
17644	కాకినాడ టౌన్	చెంగల్‌పట్టు (సర్కార్) సోమ, మంగళ, శుక్ర, శని	14.40	09.10
17250	కాకినాడ టౌన్	తిరుపతి డైలీ	15.15	11.45
17210	కాకినాడ టౌన్	బెంగళూరు (శేషాద్రి) డైలీ	17.25	06.45
12737	కాకినాడ పోర్టు	లింగంపల్లి (గౌతమి) డైలీ	19.20	06.58
07445	కాకినాడ టౌన్	లింగంపల్లి (స్పెషల్)సోమ బుధ, శుక్ర	20.10	07.10

కాకినాడ రూరల్ మండల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎంపీడీఓ	పసుపులేటి సతీష్	98481 83847
ఎంపీపీ	బందిలి వీరీష	88977 14834

గ్రామం	ప్రత్యేక అధికారి/సర్పంచ్		కార్యదర్శి	
రమణయ్యపేట	కేఎస్ వరప్రసాద్	91544 09525	జె.నరసింహరావు	98483 33678
వాకలపూడి	కేఎస్ వరప్రసాద్	91544 09525	పి.పాండురంగారావు	98857 63592
వలసపాకల	జి.శ్రీనివాసరావు		ఆర్ఎస్ఎన్ మూర్తి	94404 11936
ఇంద్రపాలెం	ఎంఎస్ఆర్ ఆంజనేయులు	94921 60499	ఎం.శివప్రసాద్	98497 48720
చీడిగ	పసుపులేటి సతీష్	98481 83847	బి.గోవిందరాజులు	99599 94646
తూరంగి	జి.శ్రీనివాసరావు	77022 99660	జీవీ రమణమ్మ	99516 72981
గంగనాపల్లి	గీసాల మహాలక్ష్మి	91606 99909	కర్రి శ్రీనివాసరావు	99495 63418
కొవ్వాడ	కోటిపల్లి ఉమ	99660 97456	జి.చిరంజీవి	99127 77608
కొవ్వూరు	పిల్లి చక్రరావు	98483 98161	ముత్యాల వరలక్ష్మి	98496 52455
నేమాం	రామదేవు సూర్యప్రకాశరావు	97053 89099	ఎల్‌వీఎల్ దేవి	99086 74433
పండూరు	వలవల అమ్మాజీ	98487 54599	ఎం.రామమోహన్‌చౌదరి	93918 30892
పి.వెంకటాపురం	పెంకే లక్ష్మి	99089 09820	ఎండీ స్వస్థల షరీఫ్	89770 61120
పెనుమర్తి	పెంకే ఆనందకుమార్	78935 76090	చిక్కాల వెంకటరమణ	79931 12114
రేపూరు	నక్కా వీరన్న	99482 91614	కె.విజయ ఝాన్సీ	83175 22877
సర్పవరం	శీలం నాగేశ్వరరావు	98487 43953	పి.శ్రీనివాస్	98666 89968
సూర్యారావుపేట	సూరాడ చిన్ని	99126 71919	ఎల్‌వీఎల్ దేవి	63035 74042
తమ్మవరం	గొల్లపల్లి రామస్వామి	98499 98334	బి.రాజేంద్రకుమార్	80088 15021
తిమ్మాపురం	బీవీవీ సత్యనారాయణ	98484 43334	ఎస్.నాగఫణిబాబు	99086 74433

సమాచారం

పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల	0884-2379480
జేఎన్‌టీయూ కళాశాల	0884-23800823
జిల్లా ఉపాధి కార్యాలయం	0884-2373270
ఐటీఐ కళాశాల	0884-2348182
ఏయూ దూరవిద్యాకేంద్ర	0884-2383788
జిల్లా రవాణాశాఖాధికారి	9154294104
జిల్లా విద్యాశాఖాధికారి	9849909104
స్కిల్ డవలప్‌మెంట్ కార్యాలయం	8500885866

అధినేతతో భేటీ



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన అల్లి రాజబాబు

కాకినాడ: వైఎస్సార్ సీపీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు, స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ అల్లి రాజబాబు గురువారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ ప్రజలకు అండగా నిలవాలని జగన్ ఆయనకు సూచించారు.

పోస్టర్ ఫ్రీ సిటీగా కాకినాడ

బోట్‌క్లబ్: కాకినాడ నగరంలో ఫ్రీఫ్లెక్స్ సిటీగా తిర్చిదిద్దిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఫ్రీ పోస్టర్ సిటీగా కూడా తీర్చిదిద్దాలని పౌరసంక్షేమ సంఘం నగర కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. లక్షల ఖర్చుతో ఇటీవల ప్రభుత్వ ప్రహరీలు, ట్రాఫిక్ ఐలాండ్స్‌పై ప్రభుత్వం పెయింటింగ్ వేయిస్తే వాటిపై పోస్టర్ అతికించడం సరికాదన్నారు. వివిధ కులాలకు చెందిన సభలు, సమావేశాలు, ఎగ్జిబిషన్‌కు సంబంధించిన పోస్టర్లు నగరంలో పలు ప్రాంతాల్లో అతికిస్తున్నారన్నారు. కార్పొరేషన్ సిటీ ప్లానింగ్ విభాగం ఎటువంటి నోటీసులు, జరిమానాలు విధించకపోవడంతో ఇష్టానుసారంగా ఈ పోస్టర్లు అతికిస్తున్నార్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజినల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజ్‌శాఖ ఏఈఈ	9963744219
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313
కరప ఎస్ఐ	9440796557
తాళ్లరేవు ఎక్సైజు సీఐ	9440902407